క్లుప్తంగా

సంప్రదాయాల సందడి



దోర్నకల్: స్థానిక బ్యాంక్‌స్ట్రీట్ పాత వేంకటేశ్వ రాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మహేశ్వరీ సేవా సమాజ్‌కు చెందిన మహిళలు సందడి చేశారు. రాజస్థాని సంప్రదాయ దుస్తు లు ధరించి ఆట పాటలతో సందడి చేశారు.

క్రీడలతో బంగారు భవిష్యత్



దంతాలపల్లి: క్రీడలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన 67వ ఎస్‌జీఎఫ్ క్రీడలను సోమవారం ఆయన ప్రారంభించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మల్లారెడ్డి, తొర్రూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిశోర్, ఎంపీటీసీ సభ్యులు యాకయ్య పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమకారులను ఆదుకోవాలి

గార్ల: తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఉద్యమకారులు సోమవారం స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రిలే నిరాహారదీక్ష చేపట్టారు. దీక్షలో జడ సత్యనారాయణ, నాగేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాసరావు, రామ్‌సింగ్, లోకేష్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం



గార్ల: బీసీ, మైనారిటీ బంధు, గృహలక్ష్మి పథకాలు అధికార పార్టీకి చెందిన వారినే ఎంపిక చేశారని మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీఓ జి.రవీందర్‌పై వైస్ ఎంపీపీ కట్టిబోయిన శ్రీనివాసరావు మండిపడ్డారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎం.శివాజీచౌహాన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం రసాభసాగా కొనసాగింది. మండలంలో 5ఏళ్ల నుంచి గర్భిణులకు ప్రభుత్వం ఇచ్చే నగదు ఎందుకు రావడం లేదని ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్ ముల్కనూరు పీహెచ్‌సీ డాక్టర్ అవినాష్‌ను సమావేశంలో నిలదీశారు. పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. సమావేశంలో జెడ్పీటీసీ ఝాన్సీలక్ష్మి, తహసీల్దార్ స్వాతిబిందు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


నిమజ్జనానికి ఏర్పాట్లు

దోర్నకల్: వినాయక నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు సోమవారం పలువురు అధికారులతో కలిసి పట్టణ సమీపంలోని పెద్ద చెరువును పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ఎస్సై ఝాన్సీ, విద్యుత్ శాఖ ఏఈ కిరణ్, వార్డు కౌన్సిలర్ బోరగళ్ల శరత్, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, కోఆప్షన్ సభ్యులు రాంభద్రం పాల్గొన్నారు.

జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి

మహబూబాబాద్ రూరల్: క్రీడాకారులు క్రీడల్లో మంచి నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మన జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని జిల్లా వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షురాలు తూనం పుష్పలీల అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలు మండలంలోని రెడ్యాల ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏహెచ్‌ఎస్ హెచ్‌ఎం వెంకటరెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ జ్యోతి, సంఘం ప్రధాన కార్యదర్శి చాంప్లానాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మేతగా మిరప తోట



కురవి: ఏపుగా పెరిగిన మిరప తోట మేకలకు మేతగా మారిపోయింది. జిల్లాలోని సీరోలు మండలం రేకులతండా గ్రామానికి చెందిన ఇస్లావత్ చిన్న అనే రైతు రెండు ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశాడు. హైదరాబాద్ నుంచి విత్తనాలను కొనుగోలు చేసి తీసుకొచ్చాడు. పంట ఏపుగా పెరిగిందని సంతోషంగా ఉన్న రైతును బొబ్బరోగం నిరాశపరిచింది. మిరప పంటను దున్నేందుకు సిద్ధమవుతున్నాడు. ఈక్రమంలో మేకలు మేస్తున్నాయి. కాగా రూ.1.50లక్షల పెట్టుబడి పెట్టానని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

15వ రోజుకు చేరిన సమ్మె

జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 15వ రోజుకు చేరుకుంది. సోమవారం అంగన్‌వాడీలు మానవ హారం నిర్వహించారు. సమ్మెకు పలు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ప్రభుత్వం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి వేతనాలు పెంచాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మరిపెడ: అంగన్‌వాడీల మానవహారం..



చిన్నగూడూరు: భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు



కొత్తగూడలో..



దంతాలపల్లిలో..



నెల్లికుదురు: సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు



కురవి: సమ్మెకు మద్దతు తెలుపుతున్న నాయకుడు



పెద్దవంగరలో..



కేసముద్రం: వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

మాయమాటలు నమ్మి మోసపోవద్దు

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

కేసముద్రం: ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాయమాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో అన్నారం, భుక్యారాం తండాజీపీ, అర్పనపల్లి గ్రామాల నుంచి పలుపార్టీలకు చెందిన వారు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అన్నివర్గాల ప్రజలను అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌కు ఓట్లేసి, మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, నాయకుడు నీలం దుర్గేష్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, మండల అధక్షుడు ఎండి.నజీర్‌అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

విచారణ చేపట్టాలి

బయ్యారం: తునికాకు సేకరించిన కూలీలకు రావాల్సిన బోనస్‌ను ఇవ్వకుండా అక్రమంగా కాజేసిన అటవీ అధికారులపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. బోనస్ అవకతవకలపై విచారణ నిర్వహించాలని సోమవారం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ భగవాన్‌రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రంను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పద్మ, నాగేశ్వరరావు, లింగన్న, భిక్షం, సమ్మన్న పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నెల్లికుదురు: విద్యుత్ షాక్ ప్రమాదంలో మృతి చెందిన వర్రె రామ్మూర్తి కుటుంబానికి సోమవారం చిన్ననాటి స్నేహితులు రూ.50వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో యాకాంతం, ఉమాకర్, భాస్కర్, రాజు, హత్తిరాం, కిరణ్, జంపయ్య, సతీష్, వీరన్న పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



ఎంపీపీకి సమస్యలను వివరిస్తున్న ఎంపీటీసీ సరస్వతి

మహబూబాబాద్ రూరల్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మండల అధికారులు, వైద్యులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ భూక్య మౌనిక అన్నారు. మహబూబాబాద్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్య మౌనిక మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉత్తమ జీపీగా ఎంపికైన మల్యాల సర్పంచ్ ఆవుల కుమారివెంకన్నను మండల సభలో సన్మానించారు.

కంబాలపల్లి ఎంపీటీసీ సభ్యురాలు రాజీనామా

కాగా మండల సర్వసభ్య సమావేశంలో కంబాలపల్లి ఎంపీటీసీ బైరెడ్డి సరస్వతి మాట్లాడుతూ.. ఎంపీటీసీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఏ అభివృద్ధి పని జరిగినా సమాచారం ఇవ్వటం లేదన్నారు. కనీసం శిలాఫలకంపై కూడా పేరు పెట్టలేదని, అవమానం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సీడీఎఫ్ నిధుల నుంచి ఒక రోడ్డు మంజూరు చేస్తే సర్పంచ్ ఈరన్న తమకు తెలియకుండా పనులు చేశారన్నారు. సర్పంచ్ సంద ఈరన్న ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎలాంటి గౌరవం ఇవ్వటం లేదని, ప్రజాపరిపాలన మంచిగా లేదన్నారు. రాజీనామా పత్రాన్ని జెడ్పీ కార్యాలయ పర్యవేక్షకులకు ఇచ్చామన్నారు.

కర్జూర మొక్కలు నాటడం అభినందనీయం

నెల్లికుదురు: దారి పొడవున కర్జూర మొక్కలు నాటడం అభినందనీయమని తొర్రూర్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు అన్నారు. మండలంలోని మునిగలవీడు గ్రామంలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి గట్టు ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో గ్రామం నుంచి ప్రధాన రహదారి వరకు రెండు కిలోమీటర్లు కర్జూల మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లాని నవీన్ రావు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగాని వేణు, గౌడ సంఘం నాయకులు యాకయ్య, సత్యనారాయణ, నందారపు రామ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



కర్జూర మొక్క నాటుతున్న సీఐ, నాయకులు

పండిత్ దీన్‌దయాళ్ జయంతి వేడుకలు



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న ఒద్దిరాజు రామచంద్ర రావు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో భారత జనసంఘ్ పూర్వ అధ్యక్షుడు పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రావు, ఉపాధ్యక్షుడు మురళి, పద్మావతి, అసెంబ్లీ కన్వీనర్ ఎర్రం రెడ్డి సిద్ధార్థ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

దోర్నకల్: భారత జనసంఘ్ పూర్వ అధ్యక్షుడు పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నాయకులు దేవా, రెహమాన్, గణేష్‌నాయక్ పాల్గొన్నారు.

గణనాథుడికి ఘనంగా పూజలు



మహబూబాబాద్: పూజలో పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులు



మరిపెడ: అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వినాయకుడి విగ్రహాల వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్

మత్స్యకారుల సంక్షేమానికి కేసీఆర్ కృషి

● మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్: మత్స్యకారుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని అమ్మాపురం గ్రామ చెరువులో మంత్రి దయాకర్‌రావు చేప విత్తనాలను వదిలారు. జిల్లా మత్స్యశాఖ అధికారి అల్లు నాగమణి, మత్స్యసహకార సంఘం జిల్లా ప్రమోటర్ కొత్తూరు రమేష్‌లతో కలిసి మంత్రి మాట్లాడారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతరాములు, సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపీటీసీ డొనుక ఉప్పలయ్య, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్, నాయకులు ముద్దం వీరారెడ్డి, తమ్మెర వీరభద్రరావు, కొత్తూరు బ్రహ్మయ్య, సైదులు, పిట్టల ధనుంజయ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



చేప పిల్లలను వదులుతున్న మంత్రి దయాకర్‌రావు

గ్రూప్-1 అభ్యర్థులకు రూ.లక్ష చెల్లించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా బీఎస్పీ నాయకులు

మహబూబాబాద్: టీఎస్‌పీఎస్సీని వెంటనే రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. బీఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈసందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే టీఎస్‌పీఎస్సీ బోర్డు చైర్మన్, సభ్యులను వెంటనే తొలగించి ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. గ్రూపు–1 లీకేజీ కేసును సీబీఐకి అప్పగించాలన్నారు. గ్రూపు–1 అభ్యర్థులకు లక్ష రూపాయలు చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్‌కాంత్, ఉపేందర్, ప్రసాదరావు, నరేష్, పరుశరాములు, బుచ్చిరాములు, నాగరాజు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు



కురవి: నారాయణపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

కురవి/నర్సింహులపేట/మరిపెడ రూరల్: ఆయా మండల కేంద్రాల్లో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులను పరీక్షించి, మందులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అల్లూరి వాసురాజు, ఏఎన్‌ఎం హేమలత, ఆశాలు కవిత, పూరి డాక్టర్ నిఖిల్, ఏఎన్‌ఎం ప్రసన్న, ఆశవర్కర్లు వెంకటలక్ష్మీ, జ్యోతి పాల్గొన్నారు. . అనంతరం గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు.

ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

మహబూబాబాద్ రూరల్: అవినీతి అక్రమాలకు కేరాఫ్ అయిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రజా ఆశీర్వాద యాత్ర మండలంలోని జంగిలిగొండ గ్రామంలో సోమవారం జరిగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నవీన్ కుమార్, రాంబాబు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సమ్మె నోటీస్ అందజేత

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి సీఐటీయూ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో సోమవారం సమ్మె నోటీస్‌ను సీఆర్పీకి అందజేశారు. సెప్టెంబర్ 28వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు యాకమ్మ రాణి, సరిత, ఉమారాణి, మైబా పాల్గొన్నారు.

ఫార్మసిస్టు దినోత్సవం

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా ఫార్మసీ కళాశాలలో సోమవారం ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవం వేడుకలను జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వాసంతి ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ సనా సయ్యద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

దోర్నకల్: మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎం లక్ష్మి, ఎస్ ఉపేంద్ర, సీహెచ్ సరోజ, పీకే దేవి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

గార్ల: మండలంలోని ముల్కనూరు గ్రామానికి చెందిన టీడీపీ మండల నాయకుడు నాదేండ్ల రాధాకృష్ణ(60) సోమవారం గుండెపోటుకు గురై మృతిచెందాడు. నాయకులు సందర్శించి సంతాపం తెలిపారు.

పరామర్శ

మరిపెడ రూరల్: మరిపెడ మండలం లక్ష్మాతండా సర్పంచ్ బానోతు సుజాత భర్త బానోతు శంకర్ నాయక్ (40) తన మిర్చి తోటకు పురుగు మందును పిచికారీ చేయడానికి వెళ్లాడు. అక్కడ తోటలో అస్వస్థతకు గురైయ్యాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. సోమవారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

కొత్తగూడ: కుల నిర్మూలన ప్రజా చైతన్య వారోత్సవాల కరపత్రాలను సీపీఐ(ఎంఎల్), ప్రజాపంథా నాయకులు మండలకేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. రాజు, పాపయ్య, మీసాల పాపయ్య, నరేష్, కొమ్మాలు పాల్గొన్నారు.

గౌడసంఘం మండల అధ్యక్షుడిగా వెంకన్న



కురవి: సీరోలు గౌడ సంఘం అధ్యక్షుడిగా చింతపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల వెంకన్నను సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్, జిల్లా అధ్యక్షుడు జెరిపోతుల వెంకన్న సోమవారం నియమిస్తు నియామకపు పత్రాన్ని అందచేశారు.

విద్యుత్ కార్మికుల సంక్షేమానికి కృషి

తొర్రూరు: విద్యుత్ కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జాన్సన్ తెలిపారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో రాష్ట్ర విద్యుత్ కార్మికుల సంఘం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోడూరి ప్రకాష్, నాయకులు దేవేందర్‌రెడ్డి, వెంకన్న, మల్లారెడ్డి, గోవింద్, రవీందర్ పాల్గొన్నారు.

అభ్యుదయ రైతు సంఘం అధ్యక్షుడిగా చెన్నారెడ్డి



కేసముద్రం: కేసముద్రం మండల అభ్యుదయ రైతు సంఘం అధ్యక్షుడిగా కేసముద్రంవిలేజ్‌కి చెందిన పోలెపల్లి చెన్నారెడ్డి ఎన్నికై నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా కముటం స్వామి, ఉపాధ్యక్షుడిగా రావుల మల్లేశం, ప్రధాన కార్యదర్శి శాగంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఆకుల సుధాకర్, కోశాధికారి అనిల్ ఎన్నికయ్యారు.

పోషకాహార వారోత్సవాలు

బయ్యారం: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని రామచంద్రాపురంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ డెబొరా, సర్పంచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి రామస్వామి, ఏఎన్‌ఎం భాగలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నూతన హెచ్‌ఎంలు

నర్సింహులపేట/చిన్నగూడూరు: మండలంలోని నర్సింహులపేట, పెద్దనాగారం హైస్కూళ్లకు నూతన హెచ్‌ఎంలు బి.రామ్మోహన్‌రావు, ఎస్.జానకి సుమన్‌లు సోమవారం విధుల్లో చేరారు. చిన్నగూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా నక్క రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు.

వీరన్న సన్నిధిలో ఉపకులపతి పూజలు



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారిని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి నీరజ ప్రభాకర్‌తోపాటు మరికొందరు సోమవారం దర్శించుకున్నారు.

పదోన్నతులు కల్పించాలి

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ హైకోర్టు ఉత్తర్వు తేదీని అనుసరించి డీఎడ్, టీటీసీ ఉపాధ్యాయులకు మాత్రమే ఎల్‌ఎఫ్‌ఎల్, పీఎస్‌హెచ్‌ఎంగా పదోన్నతులు కల్పించాలని తెలంగాణ టీటీసీ డీఎడ్ ఉపాధ్యాయుల ఫోరం జిల్లా కన్వీనర్ జి.సురేందర్ అన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందించారు.

గీతకార్మికుడికి తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని పర్వతగిరి గ్రామంలో గీతకార్మికుడు గుడె పెద్దశ్రీను కల్లు గీసేందుకుగాను వెళ్లి సోమవారం తాటిచెట్టుపై నుంచి జారికింద పడ్డాడు. తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

బైండోవర్

కేసముద్రం: మండల కేంద్రంలోని తహసీల్దార్ నరేష్ ఎదుట డీజే నిర్వాహకులను సోమవారం బైండోవర్ చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. వినాయక నిమజ్జనంలో డీజేలను పెట్టవద్దన్నారు.

రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి

కురవి: గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే సాధ్యమని వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య అన్నారు. సోమవారం సీరోలు మండలం చింతపల్లి జీపీ పరిధిలోని పెద్దలాల్ తండాలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు బీకోజీనాయక్, బాలాజీనాయక్, నరహరి, మంగమ్మ, ఉపేందర్, మంగు పాల్గొన్నారు.

తగ్గుముఖం పట్టని విషజ్వరాలు

గార్ల: మండలంలో నెలరోజులుగా విషజ్వరాలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. దీంతో ప్రజలు కీళ్లనొప్పులతో నడవ లేకపోతూ నరకయాతన అనుభవిస్తున్నారు. మండల పరిధిలోని పెద్దకిష్టాపురం, గార్ల, గోపాలపురం, పినిరెడ్డిగూడెం, సీతంపేట, పోచారం తదితర పంచాయతీల్లో గ్రామస్తులు విషజ్వరాలు సోకి మంచం పట్టారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి, ఇళ్ల ముందర గుంతల్లో నీళ్ల నిల్వడం, సైడ్ డ్రైన్లలో పూటిక తీయక పోవడంతో, దోమలు స్వైర విహారం చేయడంతో గ్రామంలో అనేక మంది జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో నెల రోజుల్లో విషజ్వరాలు, డెంగీతో ముగ్గురు మృతిచెందారు. మండలంలో 10 పైనే డెంగీ కేసులు ఉన్నాయి. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు జ్వరపీడితులతో కిక్కిరిసి పోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా వైద్యాధికారులు స్పందించి గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి విషజ్వరాలను అదుపులోకి తేవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.